W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
27-7-2025





## నగర ప్రజలకు మెరుగైన వసతుల కల్పన



నగర ప్రజలకు మెరుగైన వసతుల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పన్నులు చెల్లించే ప్రజలకు మెరుగైన వసతుల కల్పన బాధ్యత నగరపాలక సంస్థ పై ఉందన్నారు. రహదారులు, పారిశుద్ధ్యం, వసతుల కల్పన పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.

02

# రైతుగా రాజు

## మంత్రిగా మార్గదర్శి!

- పామాయిల్ పితామహుడి కృషికి నూతన గుర్తింపు
- తుమ్మల చేతుల్లో వ్యవసాయం పచ్చగా పచ్చిక బయలు
- రైతుల కన్నీటిని అభివృద్ధి జలాలుగా మలిచిన నేత

ఖమ్మం, మహా

వీధి కొమ్మన నిల్చున్న బడుగు రైతునుంచి వేరుశనగలోని విత్తనాల వరకూ మట్టికి స్నేహితుడైన నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు. రైతుగా మట్టిని ముద్దు పెట్టుకున్న ఈ నేత, రాజకీయంగా ఎన్ని పదవులు పొందినా, తన అసలైన గొప్పతనం మాత్రం భూమినే నమ్మిన రైతుగా నిలిచి పోతాడు. పచ్చని తెలంగాణకు పామాయిల్ పంటల ద్వారా పచ్చదనం చేకూర్చిన ఆయన, ఇప్పుడు మళ్ళీ వ్యవసాయ మంత్రిగా నియమించబడటంరైతు బిడ్డకు రైతాంగం నుంచి వచ్చిన అభినందనల జల్లు. పాము కాటులో నిప్పులు కక్కే వ్యవసాయ రంగాన్ని, పామాయిల్ సాగుతో సస్యశ్యామలం చేసిన ఈ మార్గదర్శి నేత ఇప్పుడు రేవంత్ క్యాబినెట్‌లో వ్యవసాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టడం వల్ల, రైతులకు ఇది మరో కొత్త వెలుగు కిరణంగా మారుతోంది. సాగుకు స్వయం ప్రతిరూపంగా నిలిచిన తుమ్మల, మళ్లీ వ్యవసాయ రంగానికి ఒక కొత్త దిక్సూచి కాబోతున్నారు.



09



05

## మోదీ పాలన ప్రమాదకరం

మోదీ పాలన దేశానికి ప్రమాదకర౦మని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నా రు. శనివారం నగరంలోని సుంద రయ్య భవన్ నందు జరిగిన ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని విమర్శించారు.



08

## సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన నేరాలను అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.



08

## అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వీడాలి

### ప్రజలకు అసౌకర్యం కలిగితే సహించేది లేదు

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి  ఇసుక కొరత రానీయవద్దని సూచన
- కరోనా సమయంలో రద్దయిన రైలు సర్వీసులను పునరుద్ధరించాలి
- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- పంచాయతీరాజ్, గ్రామపంచాయతీ సెక్రటరీల పనితీరుపై అసంతృప్తి
- హాజరైన ఎమ్మెల్యేలు.. సమావేశం దృష్టికి పలు సూచనలు

## వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్

భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్ ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సురేంద్ర మోహన్, శనివారం హైదరాబాదు నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలో భారీ వర్షాలు, వరదలు, యూరియా నిల్వలు, సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు, రేషన్ కార్డులు మంజూరు, తదితర అంశాలపై సమీక్షించారు.



04